August 2018 ఆగష్టు 2018

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

SBISUHC RIGHT IS MIGHT RIGHT DUTY

*Rights without duties make anarchy Duties without rights make slavery*

\- Francis Bacon

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## విధేయుత, నిబద్ధత, ఐకమత్యం ఉంటే సాధించలేనిది ఏదీ లేదు

\- కా॥వి.వి.ఎస్.ఆర్. శర్మ



**ఎస్‌బిఐ** స్టాఫ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంనందు 19, ఆగష్టు 2018న అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎస్‌బిఐ స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు, మన సర్కిల్ యూనియన్ జనరల్ సెక్రటరీ కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ విచ్చేశారు.

అత్యంత వైభవంగా జరిగిన ఈ సమావేశానికి సొసైటీ అధ్యక్షులు కా॥రమేష్‌బాబు అధ్యక్షత వహించారు. సొసైటీ లాభాలతో నడుస్తున్నదంటే మన ప్రియతమ నాయకులు కా॥శర్మగారి సూచనలు, సలహాలు పాటించడం వల్లనే అని, సొసైటీ పాలక మండలి తరఫున మన ప్రియతమ ప్రధాన కార్యదర్శికి ధన్యవాదములు తెలిపారు.

మన ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.ఎన్.ఆర్.శర్మ సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ మన సర్కిల్ పరిధిలోని సొసైటీలు సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యమిసత్తూ లాభాలబాటలో కొనసాగుతున్నాయని, తిరుపతి సొసైటీ కూడా అదే బాటలో నడుస్తోందని కొనియాడారు. విధేయత, నిబద్ధత ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, సభ్యులందరూ తమ విధి నిర్వహణలో అత్యంత నిబద్ధతతో ఉండాలని పిలుపునిచ్చారు. వేతన సవరణ గురించి మాట్లాడుతూ ఐబిఎ ఎంతసేపు ఎన్.పి.ఎల గురించి మాట్లాడుతున్నదని, ఉద్యోగుల సంక్షేమం గురించి ఆలోచించడం లేదన్నారు.

పలు ప్రభుత్వరంగ బ్యాంకులు గత సంవత్సరం నష్టాలను చవిచూసాయని, విపత్కర పరిస్థితులలో ఆదుకోవలసిన ప్రభుత్వమే మొండి చెయ్యి చూపి, పి.ఎస్.బిలపై ప్రజలలో అపనమ్మకం పెంపొందించి బ్యాంకింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి తద్వారా






**ఎదుటి వారిలో మంచినే చూసే మనసుకు ప్రశాంతత ఎక్కువ.**

ప్రైవేటీకరణవైపు అడుగు వేయాలనే కుతంత్రంతో ఆలోచిస్తోందని, దీనిని త్రిప్పి కొట్టవలసిన అవసరం మనపైన ఉన్నదని సభ్యులకు పిలుపునిచ్చారు.

కారుణ్య నియామకాలు, ఎక్స్‌గ్రేషియాలలో ఏదికావాలో నిర్ణయించుకునే అవకాశం మరణించిన కుటుంబ సభ్యులకు ఉండాలన్న దిశలో ఫెడరేషన్ కృషి చేస్తోందని తెలిపారు. సబ్‌స్టాఫ్ కెరీర్ ప్రోగ్రేషన్ స్కీమ్‌ను మెరుగుపరచవలసిన అవసరం ఉందని, అది సాధించేవరకు ఫెడరేషన్ పోరాడుతుందని సభ్యులకు తెలియజేశారు. Medical expenses re-imbursement స్కీము కూడా సభ్యులకు ఉపయోగపడేలా ప్రయోజనకరమైన మార్పులతో త్వరలో రాబోతుందని తెలియజేసారు.

తిరుపతి మాడ్యూలు ఉపాధ్యక్షులు కా॥కె.వి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఇటీవల జరిగిన కెరీర్ ప్రోగ్రేషన్ స్కీము ఒప్పందంలో ఆవసరమైన సర్వీస్‌ను తగ్గించడమేకాకుండా వారికి సౌకర్యవంతంగా పోస్టింగ్‌లు మన యూనియన్ వల్లనే జరిగిందని తెలిపారు. డి.జి.ఎస్. కా॥ఎస్.కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు వచ్చే ప్రయోజనాలను సకాలంలో ఇప్పించడం మన యూనియన్ ప్రత్యేకత అని తెలియచేశారు. సొసైటీ వార్షిక నివేదికను సొసైటీ కార్యదర్శి కా॥సురేష్ సమర్పించారు.

ఆద్యంతం పండుగ వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో హెడ్ క్వార్టర్స్ డి.జి.ఎస్‌లు కా॥ఆర్.శ్రీరాం, కా॥ ఎల్.చంద్రశేఖర్, కా॥ఆర్.నరేంద్రకుమార్, ట్రెజరర్ కా॥కె.ఎస్.శాండిల్య, కర్నూలు మాడ్యూలు డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥వి.వెంకటేశ్వర్లు తిరుపతి మాడ్యూలు ఎజిఎస్‌లు కా॥గిరిధర్, కా॥ప్రసాద్, అసిస్టెంట్ ట్రెజరర్ కా॥రామసాయి పాల్గొన్నారు. సొసైటీ ఉపాధ్యక్షులు కా॥వెంకట సుబ్బయ్యగారి వందన సమర్పణతో నాటి సమావేశం ముగిసినది.



## సభలు-సమావేశాలు

### కడప (అర్బన్) రీజియన్ రీజనల్ కమిటీ మీటింగ్

తిరుపతి మాడ్యూల్‌లోని కడప (అర్బన్) రీజియన్ రీజనల్ కమిటీ మీటింగ్ 8 జూలై, 2018న కడప మెయిన్ బ్రాంచి ఆవరణలో జరిగినది. ఈ సమావేశానికి తిరుపతి మాడ్యూల్ ఉపాధ్యక్షులు కా॥కె.వి.ఎస్.ఎన్.మూర్తి అధ్యక్షత వహించారు. మాడ్యూల్ డిజిఎస్ కా॥ఎస్.కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా ఎ.జి.ఎస్‌లు కా॥కె.గిరిధర్, కా॥వి.వి.ప్రసాద్, అసిస్టెంట్ ట్రెజరర్ కా॥టి.రామసాయి, రీజనల్ సెక్రటరీ కా॥జి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ హాజరయ్యారు.

సభాధ్యక్షులు కా॥కె.వి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఇటీవల జరిగిన కెరీర్ ప్రోగ్రెషన్‌లో సర్వీసు తగ్గించడం వలన చాలామంది సభ్యులు లబ్ధి పొందారని తెలిపారు. సభ్యులకు ఎటువంటి కష్టం వచ్చినా యూనియన్ అండగా నిలుస్తుందని, సభ్యులు ఐకమత్యంతో ఉండాలని అందువలన విజయం సాధించవచ్చని తెలియజేశారు.

డి.జి.ఎస్.కా॥కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రసంగిస్తూ లోకల్ సెక్రటరీల ముఖ్య బాధ్యతలను వివరించారు. లోకల్ సెక్రటరీలు ఎటువంటి సమస్య వచ్చినా ఎదుర్కొనే విధంగా సంసిద్ధులై ఉండాలని తెలిపారు. లోకల్ సెక్రటరీలు వెలిబుచ్చిన పలు సమస్యలకు, సందేహాలకు వివరణ ఇచ్చారు.

కడప మెయిన్ బ్రాంచి లోకల్ సెక్రటరీ కా॥కిరణ్‌కుమార్ వందన సమర్పణతో సభ ముగిసింది.

### విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| కె.విజయకుమార్ | ఎడిబి ప్రొద్దుటూరు | 5,116/- |
| ఎ.రాజశేఖర్‌రెడ్డి | ఎడిబి ప్రొద్దుటూరు | 5,116/- |
| ఎస్.కిషన్ | నయీమ్‌నగర్ | 2,016/- |
| పి.పాండురంగారావు | బాపట్ల | 2,000/- |
| ఎల్.సునీత | హనుమకొండ | 2,000/- |
| డి.ఆర్.మధుసూదనరావు | పాకాల | 1,116/- |
| యు.రాజేష్ | చంద్రగిరి | 1,116/- |
| పి.రవి కుమార్ | పేలస్‌రోడ్ | 1,001/- |
| వై.వెంకటేశు | పేలస్‌రోడ్ | 1,000/- |
| అంకుష్ | కలికిరి, తిరుపతి | 1,000/- |

**యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.**

**ప్రవర్తన అద్దం వంటిది. మనసు ప్రతిబింబం అందులో కనిపిస్తుంది.**

# రాజమహేంద్రవరం మాడ్యూలు యూనియన్ ఆఫీస్ ప్రారంభోత్సవం



**15.07.2018న** రాజమహేంద్రవరం మాడ్యూలు యూనియన్ ఆఫీస్ మన ప్రియతమ ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.ఎస్.ఆర్. శర్మగారిచే ఘనంగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజమహేంద్రవరం మెయిన్ బ్రాంచిలో జరిగిన సమావేశంలో డి.జి.ఎస్. కా॥జి.వి.ఎస్.ఎస్.ఆర్.ఎల్.ఎన్.ప్రసాద్, ఎ.జి.ఎస్.లు కా॥మురళిమోహన్, కా॥డి.ఎస్.పేరి శాస్త్రి, అసిస్టెంట్ ట్రెజరర్ కా॥బి.పాపారావులు పాల్గొన్నారు.

వైస్ ప్రెసిడెంట్ కా॥త్రిమూర్తులు ఈ సందర్భముగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల బ్యాంకుల విలీనం జరిగినప్పుడు మన సర్కిల్‌లో మన యూనియన్ పోషించిన అనితర సాధ్యమైన పాత్ర గురించి తెలిపారు. జూన్ 20న 'యూనియన్ డే' సందర్భంగా కా॥తారకనాథ్‌గారి వర్ధంతి పురస్కరించుకొని యూనియన్ ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మాడ్యూలు యూనియన్ ఆఫీస్ ప్రారంభోత్సవం సందర్భంగా పలుకు అనే చెవిటి, మూగ విద్యార్థుల స్కూల్‌కు ఛైర్స్, ఇన్వర్టరు, గ్రైండర్‌లను జనరల్ సెక్రటరీ కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ చేతుల మీదుగా అందచేశారు.

జనరల్ సెక్రటరీ కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ రాబోయే జనరల్ బాడీ మీటింగ్ వరకు అమరావతి మరియు హైదరాబాద్ సర్కిళ్ళు రెండూ యూనియన్ పరంగా ఒక్కటిగానే పని చేస్తాయని, భారతదేశంలో ఇటువంటి సందర్భం ఇంతవరకు SBI యూనియన్ల చరిత్రలో లేదని చెప్పారు. విలీనం తరువాత హైదరాబాద్ సర్కిల్ నుండి చాలామంది సభ్యులు అమరావతి సర్కిల్‌కు రావటానికి నిరీక్షిస్తున్నారని, త్వరలో యాజమాన్యంతో మాట్లాడి సాధ్యమైనంత వరకు ట్రాన్స్ఫర్లు అమలు చేయడం జరుగుతుందని తెలియచేశారు.

మన యూనియన్‌లో సభ్యులకు మరియు నాయకత్వానికి పరస్పర విశ్వసనీయత ఆరంభం నుండి చాలా దృఢమైనదని, మెంబర్స్‌కోసం యూనియన్ ఏ సమయంలోనైనా సహేతుకంగా స్పందిస్తుందని తెలియచేశారు. అసోసియట్ బ్యాంకుల విలీనం తరువాత హైదరాబాద్ సర్కిల్ నందు కేవలం 90 మంది మినహా మిగిలిన సభ్యులందరూ మన యూనియన్ నందు సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. 2019 సంవత్సరం నాటికి మన యూనియన్ స్థాపించి 50 సంవత్సరములు పూర్తవుతాయని, ఈ సందర్భముగా యూనియన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు జరపాల్సివుందని తెలియచేశారు. రాజమహేంద్రవరం మాడ్యూలు క్రొత్తగా ఏర్పడిన తరువాత యూనియన్ ఆఫీస్ ప్రారంభించబడిన సందర్భంగా అందరికీ శుభాభినందనలు తెలిపారు.

డి.జి.ఎస్.కా॥ప్రసాద్ మాట్లాడుతూ యూనియన్ ఆఫీస్ మన జనరల్ సెక్రటరీ కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మగారిచే ప్రారంభించబడడం తామందరికీ చాలా ఆనందంగా ఉందని, రాజమహేంద్రవరం సభ్యులందరి తరఫున జనరల్ సెక్రటరీగారికి ధన్యవాదములు తెలియచేశారు. మాడ్యూలులోని అన్ని యూనిట్లు, మెంబర్స్‌కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు మాడ్యూలు ఆఫీస్‌తో తగిన కరస్పాండెన్స్ జరుపుతుండాలని, ఈ విధమైన కరస్పాండెన్సుకు సంబంధించిన కాపీలను యూనియన్ హెడ్ క్వార్టర్సుకు విధిగా పంపుతామని తెలియచేశారు.

ఎ.జి.ఎస్.లు కా॥పేరిశాస్త్రి, కా॥మురళీమోహన్, అసిస్టెంట్ ట్రెజరర్ యూనియన్ ఆఫీస్ ప్రారంభోత్సవం జరగడం చాలా ఆనందంగా ఉందని తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన యూనియన్ నాయకులకు మెంబర్లకు, ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి కా॥కె.వి.ఎస్.రాహుల్, మెయిన్ బ్రాంచి, రాజమండ్రి ధన్యవాదములు తెలియచేశారు.



**లేని వారికి ఆకలి బాధ, ఉన్న వారికి ఇంకా కావాలని బాధ నిజానికి అన్నీ బాధలే.**

# మొండి బాకీల వసూళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకుల కంటే వెనుకబడిన ప్రయివేటు బ్యాంకులు

ప్రభుత్వరంగ బ్యాంకులు సమర్థవంతంగా పనిచేయలేకపోతున్నాయని వాటితో పోలిస్తే ప్రయివేటురంగ బ్యాంకులు చక్కగా లాభదాయకంగా పనిచేస్తున్నాయనీ ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రయివేటీకరణే మనదేశ బ్యాంకింగ్ వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలకు సర్వరోగ నివారిణిలా పనిచేస్తుందనీ గత కొద్ది సంవత్సరాలుగా బడా వాణిజ్య సంస్థల కొమ్ముగాసే స్వార్థపరవర్గాలు పనికట్టుకుని గోబెల్స్ ప్రచారం కొనసాగిస్తున్నాయి. నిరర్థక ఆస్తులని పిలుబడుతున్న మొండి బకాయిల బరువు మోయలేక ప్రభుత్వరంగ బ్యాంకులు సతమతమౌతుంటే ప్రయివేటు బ్యాంకులు మాత్రం ఎలాంటి మచ్చలేని స్వచ్ఛమైన బ్యాలెన్స్ షీట్లతో కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే డి.ఎన్.ఏ. మనీ అనే సంస్థ సమాచార హక్కు చట్టం క్రింద భారతీయ రిజర్వ్‌బ్యాంక్ ఇచ్చిన సమాధానాలను పరిశీలించి తేల్చిచెప్పిన విషయాలు ప్రయివేటీకరణ కోసం అర్రులు చాస్తున్న వాళ్లకు దిమ్మతిరిగేలా చేస్తున్నాయి. ఋణాలను ఎప్పుడు రైటాఫ్ చేయాలి, రైటాఫ్ చేసిన రుణాలను తిరిగి ఎలా వసూలు చేయాలి అన్న విషయాల్లో అత్యంత ప్రాథమిక సామర్థ్య ప్రమాణాలను కూడా ప్రయివేటు బ్యాంకులు పాటించలేకపోతున్నాయని పరిశీలనలో స్పష్టమయింది. నిజానికి ప్రభుత్వరంగ బ్యాంకులకంటే ప్రయివేటు బ్యాంకులే ఎక్కువశాతం మొండి బకాయిలను రైటాఫ్ చేశాయి.

గత ఎనిమిది సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో (2010 ఆర్థిక సంవత్సరం మొదలుకొని డిసెంబర్ 2017 వరకు) ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంక్, యాక్సిస్‌బ్యాంక్, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్‌తో సహా పది అగ్రశ్రేణి ప్రయివేటు బ్యాంకులు తమ స్థూల బకాయిల్లో 28 శాతం రైటాఫ్ చేశాయి. అదే కాలంలో ఎస్.బి.ఐ. పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాలు కేవలం 14శాతం రుణాలనే రైటాఫ్ చేశాయి, రిజర్వ్‌బ్యాంక్ గణాంకాల ప్రకారం 2010 ఆర్థిక సంవత్సరంతో మొదలుపెట్టి హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ 50 శాతం, ఇండస్ ఇండ్ బ్యాంక్ 41 శాతం, యాక్సిస్ బ్యాంక్ 34 శాతం, సిటీ యూనియన్ బ్యాంక్ 29 శాతం స్థూల నిరర్థక ఆస్తులను రైటాఫ్ చేశాయి. ఇవికాక ఇతర ప్రయివేటు బ్యాంకుల్లో ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంక్ 23 శాతం, ఆర్.బి.ఎల్.బ్యాంక్ 21 శాతం, ఎస్ బ్యాంక్ 19 శాతం స్థూల ఎన్.పి.ఏలను రైటాఫ్ చేశాయి.

మొత్తం భారతదేశ బ్యాంకింగ్ వ్యాపారంలో మూడింట రెండు వంతులు భాగాన్ని ప్రభుత్వరంగ బ్యాంకులే నిర్వహిస్తున్నాయి కాబట్టి అవి రైటాఫ్ చేసిన రుణాల శాతం తక్కువే అయినా పరిమాణంలో భారీగానే కనిపిస్తుంది. పది పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులు మొత్తం మీద రూ.2.77 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేయగా అదే కాలంలో పది ప్రవైటు బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల మొత్తం రూ.68,675 కోట్లు. మొత్తం మీద ఈ గణాంకాలను పరిశీలిస్తే ప్రయివేటురంగ బ్యాంకుల రైటాఫ్ రేటు ప్రభుత్వ రంగ బ్యాంకుల కంటే ఎక్కువగా ఉందని స్పష్టమౌతుంది. కానీ వాటిని తిరిగి వసూలు చేయడానికి సంబంధించిన రికవరీ రేటు మాత్రం ప్రభుత్వ, ప్రయివేటు రంగ బ్యాంకులకు సమాన స్థాయిలోనే ఉంది. మరి ప్రయివేటురంగ బ్యాంకులు అద్భుతంగా పని చేస్తున్నాయన్న యోగ్యతా పత్రాలకు విలువేముంది? అని ఒక సీనియర్ బ్యాంకర్ ప్రశ్నించారని డి.ఎన్.ఏ. మనీ సంస్థ తెలిసింది.

2010 ఆర్థిక సంవత్సరం మొదలుకొని ఇప్పటిదాకా అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్.బి.ఐ. 18% రుణాలను రైటాఫ్ చేసింది. కెనరాబ్యాంక్ 16%, పి.ఎన్.బి. 15% రుణాలను రైటాఫ్ చేశాయి. ఇతర ప్రధాన ప్రభుత్వరంగ బ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా 14%, ఐ.డి.బి.ఐ.బ్యాంక్ 14%, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 13% రుణాలను రైటాఫ్ చేశాయి. ఇదే కాలంలో ప్రయివేటుబ్యాంకులు రూ.47,568 కోట్లు అంటే 69% రైటాఫ్ రుణాలను వసూలు చేయగలిగాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు కూడా దాదాపు అదే రేటులో రూ.1,89,605 కోట్లు రైటాఫ్ రుణాలను తిరిగి రాబట్టుకోగలిగాయి. 2012-ఆర్థిక సంవత్సరం తరువాత ప్రయివేటు బ్యాంకుల రికవరీ రేటు ప్రభుత్వ బ్యాంకుల రికవరీ రేటు కంటే తక్కువగానే ఉంది. దేశంలో రెండవ అతిపెద్ద ప్రయివేటు బ్యాంక్ ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంక్ రికవరీ రేటు 60శాతం ఉండగా హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ రికవరీ రేటు 56%, యాక్సిస్ బ్యాంక్ రికవరీ రేటు 47% మాత్రమే ఉంది.

మొండి బకాయిల కారణంగా బ్యాంకుల ఆర్థిక పటిష్ఠత క్షీణించకుండా చూడడం కోసం రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా 2015లో ప్రొవిజన్ కవరేజ్ రేషియో (పి.సి.ఆర్) కనీసం 75 శాతానికి తగ్గకుండా ఉండాలని గైడ్ లైన్స్ జారీ చేసింది. చాలా బ్యాంకులు మొండి బకాయిలను దాచిపెట్టి తగినంత ప్రొవిజనింగ్ చేయకుండా తమ బ్యాలన్స్ షీట్స్ చాలా క్లీన్‌గా కనిపించేలా తిమ్మిని బమ్మిని చేస్తున్న విషయాన్ని ఆర్.బి.ఐ.పసిగట్టింది. ఆర్.బి.ఐ. రీ ఆడిట్‌లో స్థూల, నికర ఎన్.పి.ఏలను ప్రకటించడంలో, తగినంత ప్రొవిజనింగ్ చేయడంలో చాలా అవకతవకలు బయటపడ్డాయి. కొన్ని బ్యాంకులు ఆర్థిక ఫలితాల వెల్లడిలో ఖాతాదారులు, మదుపుదారులకు వాస్తవ విషయాలు తెలపకుండా వక్రీకరణలకు పాల్పడినట్లు రీ ఆడిటింగ్‌లో తేలింది. ఈ రీ ఆడిట్‌లో బయటపడిన విషయాలను ఆయా బ్యాంకులు తమ వార్షిక నివేదికల్లో తప్పకుండా తెలియపరచాలి. 2018 ఆర్థిక సంవత్సరంలో 23 బ్యాంకులు స్థూల ఎన్.పి.ఏల్లో 17% (రూ.81,856 కోట్లు), నికర ఎన్.పి.ఏల్లో 21% (రూ.54,640 కోట్లు) దాచిపెట్టడం జరిగిందని తేలింది. ఈ విషయాలను ప్రకటిస్తూ ఆర్.బి.ఐ.జారీచేసిన డైవర్జెన్స్ లిస్ట్‌లో 4 ప్రయివేటు బ్యాంకులు ఎస్‌బ్యాంక్, హెచ్‌డి.ఎఫ్.సి.బ్యాంక్. ఇండస్ ఇండ్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్‌లు అగ్రస్థానంలో నిలిచాయి.

**ఇవ్వడంలోని ఆనందాన్ని అనుభవించాల్సింది నువ్వే కానీ, నీ వారసులు కాదు.**

## MINIMUM BALANCE NORM : BANKS MOP UP ₹ 11,500 CR IN FINES

In the last four years, 24 State-owned and privately-run banks have collected over ₹11,500 crore from their customers for not maintaining a minimum balance in their accounts.

According to information provided by the Finance Ministry in the Lok Sabha on Friday, State Bank of India alone collected over ₹2,400 crore in the last fiscal (2017-18), while among the three private banks, HDFC Bank had the highest share (₹590 crore).

Interestingly, the penal sums collected by three large PSBs in 2017-18 was around 40 per cent of the total charged by 21 public sector banks. SBI had re-introduced charges after a gap of four years from April 1, 2017.

The Reserve Bank of India's Master Circular on 'Customer Services in Banks', dated July 1, 2015, provides that banks are permitted to fix services charges on various services rendered by them. These charges should be in accordance with the policy approved by the bank boards, and "not out of line with the average cost of providing these services".

Accordingly, various banks levy charges on not maintaining minimum account balance. These charges are collected primarily to recover a part of the cost incurred on servicing the accounts.

For example, SBI charges between ₹5 and ₹15 (plus GST) for various levels of shortfall. Its customers are required to maintain an average monthly balance of ₹3,000 for savings bank accounts in metro and urban areas, ₹2,000 in semi-urban and ₹1,000 in rural areas.

Similarly, HDFC Bank customers are required to maintain an average monthly balance of ₹10,000 in metro and urban areas, and ₹5,000 in semi-urban areas, while those in rural areas are required to maintain average quarterly balance of ₹2,500. Penal charges are between ₹150 and ₹600 (plus GST) in metro/urban and semi-urban areas, while it is between ₹270 and ₹450 (plus GST) in rural areas.

Basic savings bank accounts, including those under the Pradhan Mantri Jan Dhan Yojana are exempt from the minimum balance requirements.

Banks are also free to exempt any category of accounts from maintaining a minimum balance. The SBI, for instance, has 10 such categories, that include Jan Dhan accounts, No-frills accounts, salary accounts, Phela Kadam & Pheli Udaan accounts, and accounts of all categories of pensioners.

In the event of a default in maintaining a minimum balance/average minimum balance, the bank should notify the customer by SMS/ email/ letter etc, that penal charges would be applicable. If the customer replenishes the account within a month, the charges would be waived.

*Courtesy :* **Business Line**

## BANK UPDATES

- SBI Retired Employees Medical Benefit Scheme (REMBS) Re-introduction of the Scheme.

  It has now been decided by the Bank to re-introduce the REMBS and offer membership under new plans to the eligible retirees from the date of discontinuation of the earlier scheme i.e., those who retired on or after 01-01-2016. The eligibility for membership under the scheme would continue the REMBS rules. For extant instructions on categories of employees / retirees who would be eligible to join the scheme as per the existing REMBS rules and also the categories of employees who would not be entitled to join, refer to e-circular No: CDO/P&HRD PM/46/2006-07 dt. 16-11-2006. The other terms & conditions for membership to the scheme are mentioned in the circular CDO/P&HRD PPFG/34/2018-19 dt. 06-08-2018.

- Sanction of Staff loans and advances to staff of e-ABs-e-BMB-Conversion of commercial housing loan to staff loan-Extension of time.

  In terms of circular instructions, the employees who had raised additional housing loan from the Bank or other verifiable sources were permitted to avail housing loan upto their revised entitlement for repaying such outstanding housing loan on commercial rate subject to terms and conditions mentioned therein. This facility was available as a one-time measure and required to be availed before 31-12-2017. On receiving requests from the employees and circles it has been decided to provide one more opportunity to such staff members of e-ABs/e-BMB for conversion of housing loan on commercial terms to IHLS by extending the date of conversion upto 31-12-2018. For other information refer e-circular No:CDO/P&HRD-IR/32/2017-18 dt. 12-07-2017.

మన జీవితం పూల మార్గంలో నడవాలంటే, ఇతరుల జీవితాలలో ముళ్ళను వేయవద్దు.

## PSBS SEE A SOUND RECOVERY FROM BAD LOANS

Most public sector banks (PSBs) have seen a sound recovery from bad loan accounts in the first quarter (Q1) of the current financial year, indicating that their consistent focus on containing non-performing assets (NPAs) is yielding results.

Factors like dedicated recovery teams, centralised follow-up of bad loan accounts, apart from resolution of big NPA accounts through the National Company Law Tribunal (NCLT), are driving this trend.

For example, the scam-tainted Punjab National Bank (PNB) recovered a gross amount of Rs 77 billion in the April-June period of 2018-19, which was higher than the total amount of Rs 44.43 billion recovered during the last fiscal year (2017-18). PNB has set a target to recover Rs 200 billion in April-September 2018. The Delhi-based bank has to recover Rs 115 billion in the current quarter ending September 2018. It has identified seven NCLT cases in the final stages of resolution where it expects substantial money to come in during the second quarter of FY19, said PNB Executive Director L V Prabhakar.

Similarly, another big public sector lender Canara Bank has seen cash recovery to the tune of Rs 35.37 billion in Q1 of this fiscal year from bad loan accounts. The Bengaluru-headquartered lender had recovered Rs 64.58 billion during the January-March period of last fiscal year.

“A large part of the recovery has come from resolution of two accounts at the NCLT. Apart from this, PSBs’ focus on containing bad loans through closer monitoring and frequent follow-ups are also yielding results from other delinquent accounts,” said Kartik Srinivasan, head of financial sector ratings at Icra.

“As resolutions in more NCLT accounts arrive, we will see a large chunk of cash recovery in the public sector banking space. It is a just a matter of time before we see a turnaround in asset quality,” he added.

Public sector banks see sound recovery from bad loan accounts in Q1 Apart from recovery from the NCLT accounts, banks have also geared up their efforts with the adoption of many innovative methods to turn many delinquent accounts into regular ones. For instance, Vijaya Bank has dedicated recovery teams to do follow-up on individuals who have defaulted in servicing their loans. The bank, which has one of the lowest net NPA levels among public sector lenders, recovered Rs 4.1 billion in Q1 of this fiscal year, which was almost double the amount as compared to the preceding quarter.

“We have dedicated recovery teams and centralised monitoring of loan accounts. Owing to these efforts, we have seen good momentum in the recovery front,” Managing Director and Chief Executive Officer of Vijaya Bank, R A Sankara Narayanan, had said after the Q1 earnings announcement.

Banks like PNB have gone a step ahead with the setting up of call centres from where follow-ups on NPA accounts up to Rs 10 million are being done. The bank has also started Mission Gandhigiri, under which demonstration in front of the premises of recalcitrant borrowers are being held by its recovery staff. It has pressed into service 3,000 bankers on the recovery task.

“We have realigned our strategy to focus on the recovery of bad loans. Our total cash recovery in Q1 was at Rs 20 billion, which was close to four times of the same period last fiscal year,” said an official of Syndicate Bank.

*Courtesy :* **Business Standard**

## FASCINATING FACTS

- Black and yellow are the 2 colors with the strongest impact.
- The safest car color is white.
- The most commonly forgotten item for travelers is their toothbrush.
- Coca Cola launched its 3rd product Sprite in 1961.
- Apples are more effective at waking you up in the morning than coffee.
- Room temperature is defined as between 20 to 25C (68 to 77F).
- The hyoid bone in your throat is the only bone in your body not attached to any other.
- The oldest word in the English language is 'town'.
- Cats can't move their jaw sideways.
- Grapes explode when you put them in the microwave.
- Your most sensitive finger is your index finger (closest to your thumb).
- 'Bookkeeper' and 'bookkeeping' are the only 2 words in the English language with three consecutive double letters.
- Venetian blinds were invented in Japan.

## 4 REASONS WHY DALIYA (PORRIDGE) HELPS IN WEIGHT LOSS

**Highlights**

- A bowlful of daliya tops the chart when it comes to breakfast favourites
- Dalia is an extremely low-calorie superfood
- One of the best features of daliya is its high quantum of fibre

A regular Indian household has many breakfast staples. A hot glass of milk is one. A bowlful of daliya, or dalia, also tops the chart when it comes to breakfast favourites. Dalia is a hit superfood in the sub-continents of India. Since ages, daliya and its healthy properties have found many fans in-and-beyond the fitness circuit. An extremely versatile ingredient, dalia can prove to be a delicious rice alternative for those trying to cut carbs. You can prepare it with vegetables, tossed in oil. Most prefer to have it in form of porridge cooked either in milk and water topped with berries or nuts.

According to Health Practitioner and Macrobiotic nutritionist Shilpa Arora, "Daliya is high on fibre, protein and B vitamins , all of which play a crucial role in weight loss. Daliya makes for a great option for those on a weight reduction diet. You can spruce it up by adding lovely and nutrient dense veggies like carrot, peas, tomato and capsicum. This would help you keep satiated for long. One could also add nuts and seeds to the porridge which can also help nourish the skin in addition to aiding weight loss."

**Here's How Daliya Helps In Weight Loss**

**1. Low In Calories**

Dalia is an extremely low-calorie superfood. One serving of daliya would amount very little to your calorie count, thereby facilitating weight loss.

**2. High On Fibre**

One of the best features of daliya is its high quantum of fibre. Did you know 100 grams of daliya has 18 grams of fibre? The whopping amount of fibre ensure your digestive health is well. Fibre adds bulk to the stool, thereby aiding bowel regularity. A good digestion is a secret to effective weight loss. In addition to this, fibre also fills you up. It takes the longest to digest, and induces feeling of satiety, which prevents you from bingeing into other high fattening foods. A regular to medium portion of dalia would help keep you full till lunch.

**3. Low Glycemic Index**

A bowlful of daliya has very low glycemic index. The glycemic index (GI) is a relative ranking of carbohydrate in foods according to how they affect blood glucose levels. Carbs with low GI value (55 or less) are digested, absorbed and metabolised slowly and cause a gradual rise in blood glucose. Daliya being low in GI does not get absorbed quickly and enables slow release of sugar that aid weight loss too. According to Bangalore based nutritionist Dr. Anju sood, "Daliya is high in fibre that delays digestion. Because the output of sugar is not in big quantum, it is not converted into fat".

**4. Rich In Protein**

Daliya makes for an excellent source of protein. Protein takes long to digest, suppresses hunger pangs, boosts metabolism and activates weight regulating hormones. A higher protein intake actually increases levels of the satiety (appetite-reducing hormones), while reducing your levels of the hunger hormone ghrelin.

Give your mornings a power-packed start with a bowlful of daliya and lose weight naturally.

## INDIA'S POPULATION WILL BE 25% MORE THAN THAT OF CHINA BY 2050

By mid-2030, India's population will likely be 8% more than that of China, and by mid-2050, this 'lead' will become 25%, according to the 2018 World Population Data Sheet released by the Population Reference Bureau (PRB), a Washington-based non-profit organisation.

The PRB figures show that, at the moment, the Indian and Chinese populations are estimated to be 1.37 and 1.39 billion respectively. While India's population is expected to reach 1.53 and 1.68 billion by mid-2030 and mid-2050, China's is likely to reach 1.42 billion by mid-2030 and then fall to 1.34 billion by mid-2050.

That India will replace China as the world's most populous country does not mean that its demographic transition is not happening.

*Courtesy :* **Hindustan Times**

## e-CIRCULARS ISSUED DURING JULY - 2018

"AML-CFT REPORTING OBLIGATIONS OF BANKS UNDER PML ACT, 2002“ REITERATION AND STRENGTHENING THE EXISTING GUIDELINES"
RIT&S/AML-CFT-MEASURES/4/2018 - 19 DATED 02/07/18

SB ACCOUNTS FOR PRISIONERS
NBG/PBU/LIMA-SB/5/2018 - 19 DATED 03/07/18

"MASTER CIRCULAR ON CONDUCT OF GOVERNMENT BUSINESS BY “AGENCY BANKS PAYMENT OF AGENCY COMMISSION"
NBG/GAD-GBU/9/2018 - 19 DATED 04/07/18

"EDUCATION LOANS : REVISED GUIDELINES OF CENTRAL SECTOR “INTEREST SUBSIDY SCHEME (CSIS), 2009"
NBG/PBU/PL-INTRST SB/18/2018 - 19 DATED 04/07/18

RELAXATION OF COLLATERAL SECURITY NORMS FOR KCC
NBG/ABU/PDM-KCC/14/2018 - 19 DATED 05/07/18

"DISPENSING WITH ‘NO DUE CERTIFICATE’ (NDC) FOR LENDING BY“ BANKS"
NBG/ABU/PDM-AGRI GEN/15/2018 - 19 DATED 05/07/18

ROLE OF FUNCTIONARIES IN CREDIT SANCTION PROCESS
CCO/CPPD-ADV/33/2018 - 19 DATED 06/07/18

RULES FOR ACCEPTING GIFTS: OFFICERS AND AWARD STAFF
CDO/P&HRD-PM/23/2018 - 19 DATED 07/07/18

FORMAT FOR INVESTIGATION/ EXAMINING STAFF ACCOUNTABILITY
CCO/CPPD-ADV/34/2018 - 19 DATED 09/07/18

"STAFF: MISCELLANEOUS HOUSING LOAN TO STAFF ON COMMERCIAL“ TERMS. MIGRATION TO MCLR APPLICATION OF RATE OF INTEREST"
CDO/P&HRD-IR/24/2018 - 19 DATED 09/07/18

"XPRESS POWER : MODIFICATIONS IN SCHEME FOR PERSONAL LOANS“ TO PERMANENT EMPLOYEES WHO ARE NOT MAINTAINING SALARY “ACCOUNTS WITH SBI"
NBG/PBU/PL-PERLOANS/19/2018 - 19 DATED 09/07/18

"XPRESS CREDIT SCHEME : SBI INSTA CREDIT: TOP UP LOAN ON INB “PLATFORM MODIFICATIONS"
NBG/PBU/PL-XPRESS/20/2018 - 19 DATED 10/07/18

"STAFF:: MISCELLANEOUS- EXTENDING LEGAL AND FINANCIAL “SUPPORT TO SERVING/ RETIRED EMPLOYEES & OFFICERS, “PRESENT/ PREVIOUS DIRECTORS OF THE BANK AND THEIR FAMILY“ MEMBERS"
CDO/P&HRD-PM/25/2018 - 19 DATED 11/07/18

MASTER CIRCULAR ON NON-HOME TRANSACTIONS (UPDATED 31/ 05/2018)
R&DB/BOD-GB/32/2018 - 19 DATED 12/07/18

MASTER CIRCULAR: RBI FACILITY FOR EXCHANGE OF NOTES AND COINS
NBG/AGNYBKG-RBI-I/6/2018 - 19 DATED 12/07/18

"NRI SERVICES: OPENING ACCOUNTS OF FOREIGN STUDENTS STUDYING “IN INDIA"
NBG/PBBU/NRI-DEPOSIT/17/2018 - 19 DATED 13/07/18

MASTER CIRCULAR: CREDIT FACILITIES TO MINORITY COMMUNITIES
RABG/LB&RSETI-GSS/1/2018 - 19 DATED 16/07/18

"PARKING ACCOUNTS MAINTAINED BY CMP AUTHORISED BRANCHES “FOR HANDLING CLEARING/COLLECTION INSTRUMENTS"
CAG/CMP-MISC/14/2018 - 19 DATED 16/07/18

"INDIVIDUAL HOUSING LOAN SCHEME FOR STAFF (IHLS) MASTER CIRCULAR “DATED 21ST MAY 2018 UPDATED UPTO 31.03.2018 CORRIGENDUM"
CDO/P&HRD-IR/26/2018 - 19 DATED 17/07/18

CONVERSION OF SMALL ACCOUNTS
NBG/PBU/LIMA-SB/6/2018 - 19 DATED 18/07/18

"STAFF : : OFFICERS-FORMAT FOR ONLINE SUBMISSION OF“ APPEAL/ REVIEW"
CDO/P&HRD-PM/27/2018 - 19 DATED 18/07/18

"INTEREST RATES: MODIFICATION IN AUTHORITY STRUCTURE TO PERMIT “CONCESSIONS"
CCO/CPPD-ADV/43/2018 - 19 DATED 18/07/18

"ADVANCES RELATED SERVICE CHARGES: MODIFICATION IN AUTHORITY“ STRUCTURE TO PERMIT CONCESSIONS"
CCO/CPPD-ADV/42/2018 - 19 DATED 18/07/18

CAREER DEVELOPMENT SYSTEM PROPOSED CHANGES FOR 2018-19
CDO/P&HRD-CDS/28/2018 - 19 DATED 19/07/18

INTRODUCTION OF NEW DESIGN RS.100 DENOMINATION BANKNOTE
NBG/AGNYBKG-RBI-I/7/2018 - 19 DATED 21/07/18

"PROHIBITION OF PHOTOGRAPHY/ VIDEOGRAPHY IN OFFICES/ “BRANCHES OF THE BANK"
CDO/SECURITY-SEC PRE/2/2018 - 19 DATED 21/07/18

FOREIGN EXCHANGE RELATED SERVICE CHARGES
CCO/CPPD-SERVICE CHA/47/2018 - 19 DATED 21/07/18

"DEPOSIT SCHEME SUKANYA SAMRIDHI ACCOUNT REQUIREMENT OF “AADHAAR CARD OF MINOR GIRL CHILD"
NBG/GAD-NBG/GAD/13/2018 - 19 DATED 26/07/18

HOUSING LOAN TO STAFF ON COMMERCIAL TERMS
NBG/RE,H&HD-HL/17/2018 - 19 DATED 27/07/18

"OBSERVANCE OF KYC COMPLIANCE AND FRAUD PREVENTION DAY “1ST AUGUST, 2018"
R&DB/OPS-KYC/KYC/5/2018 - 19 DATED 30/07/18

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.